క్లుప్తంగా

7న జగన్నాథ గట్టు అభివృద్ధి సమితి సమావేశం

కర్నూలు కల్చరల్: జగన్నాథ గట్టు అభివృద్ధి సమితి సమావేశం ఈ నెల 7వ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక శాలమ్మ సత్రంలో జరుగుతుందని సమితి కార్యదర్శి మల్లికార్జునరెడ్డి తెలిపారు. సమావేశానికి సమితి గౌరవాధ్యక్షులు జి.రాఘవరెడ్డి అతిథిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.సమావేశంలో శివరాత్రి పర్వదినం ఏర్పాట్ల గురించి చర్చిస్తామని, సమితి సభ్యులు అందరూ హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

26న శతపరివార ఆత్మీయ సమ్మేళనం

కర్నూలు కల్చరల్: వికాస భారతి శతపరివార ఆత్మీయ సమ్మేళనాన్ని ఈ నెల 26వ తేదీ వసంత పంచమిని పురస్కరించుకొని కాల్వబుగ్గలోని భారతీయ స్ఫూర్తి కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు వికాస భారతి సంఘటన కార్యదర్శి బి.వి.నాగేంద్రప్రసాద్ తెలిపారు. వికాస భారతి సభ్యులు అందరూ హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

కళాకారునికి ఆర్థిక సాయం

కర్నూలు కల్చరల్: సీనియర్ రంగ స్థల కళాకారులు, ఆంజనేయ పాత్రధారి అక్బర్ బాషాకు ఆర్థిక సాయం చేశారు. లేజర్ కలర్ ల్యాబ్ యాజమాన్యం బుధవారం తమ ల్యాబ్‌లో కళాకారునికి రూ.10వేలు అందించారు. కర్నూలు కళాకారుల సంఘం అధ్యక్షులు సయ్యద్ రోషన్ అలీ, లేజర్ కలర్ ల్యాబ్ మేనేజర్ రాము, కార్పొరేటర్ ఎస్ఎండీ లతీఫ్ బాష, సీనియర్ కళాకారులు తిరుపాలు, కర్నూలు కళాకారుల సేవా కేంద్రం అధ్యక్షులు బైలుప్ప షఫీ తదితరులు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. 30 సంవత్సరాలుగా కళా రంగంలో ఉండి ఆంజనేయ స్వామి పాత్రతో పేరు తెచ్చుకున్న అక్బర్‌బాషా అనారోగ్యం పాలు కావడంతో దాతలు స్పందించి ఆర్థిక సాయం చేయడం అభినందనీయమన్నారు.

పారదర్శకంగా 'స్పాట్ బిల్లింగ్'

కర్నూలు(రాజ్‌విహార్): నెలవారీ విద్యుత్ బిల్లులు జారీ చేసే స్పాట్ బిల్లింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కర్నూలు ఆపరేషన్స్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీరు రమేష్ సూచించారు. బుధవారం ఆయన కింది స్థాయి సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. కాంట్రాక్టు సిబ్బంది ద్వారా బిల్లింగ్ నిర్వహిస్తున్నా.. రెగ్యులర్ సిబ్బంది లైన్‌మెన్లు, జూనియర్ లైన్‌మెన్లు బిల్లింగ్ ప్రక్రియపై క్రాస్ చెక్ చేయాలని చెప్పారు. డిజిటల్ స్కానర్‌ల ద్వారా స్కాన్ చేసి, వాడిన విద్యుత్‌కు సంబంధించి పక్కాగా డిమాండ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు. ఈనెల 9వ తేదీలోపు ఈ ప్రక్రియను పూర్తి చేసి ఇతర సమస్యలపై దృష్టి సారించాలని చెప్పారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కర్నూలు కల్చరల్: రంగం ప్రజా సాంస్కృతిక వేదిక నూతన క్యాలెండర్‌ను బుధవారం యువపారిశ్రామిక వేత్త టీజీ భరత్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో వేదిక అధ్యక్షులు అనంత కరుణాకర్‌బాబు, అలంపూర్ ఏజీపీ నరసింహ, రంగం జిల్లా ఉపాధ్యక్షులు ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు.

జీఓను రద్దు చేయాలి

కర్నూలు(సెంట్రల్): రాష్ట్రంలో రహదారులపై ర్యాలీలు, సభలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 1 ని వెంటనే రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.జగన్నాథం, ఎస్.మునెప్ప డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ నగర కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట జీఓ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు మహేష్, మనోహర్‌మాణిక్యం, బీసన్న, ఈశ్వర్, అన్వర్, శరత్‌కుమార్, అంజి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్‌తో షార్ట్ సర్క్యూట్

● ఇళ్లలో కాలిపోయిన ఎలక్ట్రానిక్ పరికరాలు

కర్నూలు: కర్నూలు బుధవారపేటలోని రాజీవ్ గృహకల్ప దగ్గర ఇసుక టిప్పర్ కరెంటు తీగలకు తగులుకుని షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించి కరెంటు సరఫరా ఆగిపోయింది. బుధవారం సాయంత్రం చీకటి పడిన తర్వాత ఇసుక టిప్పర్ కలెక్టరేట్ వైపు నుంచి మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్ మీదుగా బుధవారపేటలోకి వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. షార్ట్ సర్క్యూట్ వల్ల నిప్పులు చెలరేగి ఆ ప్రాంతంలో ఉన్న సుమారు 50 ఇళ్లల్లో టీవీలు, ఫ్రిడ్జ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. మూడవ పట్టణ పోలీసులు సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి సినిమాలు

ఎస్‌వీసీ కాంప్లెక్స్ : అవతార్ ది వే ఆఫ్ వాటర్, 18 పేజెస్, టాప్ గేర్, ధమాకా, కుషి
వీ మెగా ఆనంద్ సినీ కాంప్లెక్స్ : అవతార్ ది వే ఆఫ్ వాటర్, 18 పేజెస్, ధమాకా, టాప్ గేర్, లక్కీ లక్ష్మణ్, రాజయోగం (2022), కొర మీను
వెంకటేష్ సినీ కాంప్లెక్స్ : అవతార్ ది వే ఆఫ్ వాటర్, ధమాకా, 18 పేజెస్
ఐనాక్స్: అవతార్ ది వే ఆఫ్ వాటర్, ఎస్5 నో ఎగ్జిట్, రాజయోగం, డ్రైవర్ జమున
భరత్ కాంప్లెక్స్ : నువ్వే నాప్రాణం, ఎస్5 నో ఎగ్జిట్, కుషి
రాజ్, విజయ : ధమాకా
శ్రీరామ : కుషి

అర్హత ఉంటే.. ఎంతమందికైనా పెన్షన్

● టీడీపీ బోగస్ ప్రచారాలు నమ్మొద్దు
● రూ. కోటితో రాంబోట్ల దేవాలయం అభివృద్ధి
● కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ వెల్లడి


కొత్త పెన్షన్లను అందజేస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

కర్నూలు (టౌన్): 'వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల ప్రభుత్వం. పెన్షన్లపై టీడీపీ అనవసరమైన బోగస్ ప్రచారం చేస్తోంది. అర్హతలు ఉన్న ఏ ఒక్కరికి పెన్షన్ రద్దు కాదు.. ఇంకా ఎంత మందికైనా పెన్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని' కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ స్పష్టం చేశారు. ఇప్పటికే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 25 లక్షల మంది పేదలకు పెన్షన్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు. బుధవారం సాయంత్రం స్థానిక పాత బస్తీలోని రాంబోట్ల దేవాలయం వద్ద డాక్టర్ వైఎస్ఆర్ పెన్షన్ పెంపు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో పెన్షన్ల పరిస్థితి, ఇప్పటి పరిస్థితిని ఒకసారి ఆలోచించాలన్నారు. పెన్షన్ కోసం పడిగాపులు కాసే రోజులు పోయాయన్నారు. ప్రతి నెల 1వ తేదీ ఠంచన్‌గా పెన్షన్ లబ్ధిదారులకు అందుతోందన్నారు. పెన్షన్లతో పాటు ఇతర అన్ని సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని తెలియజేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినట్లు ప్రతి ఏడాది పెన్షన్ మొత్తం పెంచుతున్నారని, సంక్రాంతి పండుగకు ముందే పెన్షన్ దారులందరికి రూ. 2500 నుంచి రూ.2750లు మంజూరు చేశారన్నారు. కర్నూలు నగరంలోని ప్రఖ్యాతి గాంచి ఎంతో చరిత్ర ఉన్న రాంబోట్ల దేవాలయంలో రూ.1 కోటితో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. మంచి చేస్తున్న తమ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలన్నారు. నగరపాలక అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్ మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే కొత్త పెన్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం టౌన్‌ప్రాజెక్టు అధికారి వెంకటలక్ష్మీ, కమ్యూనిటీ ఆర్గనైజర్లు సుధాకర్, నగేష్, ఫాతిమా, 3 వ వార్డు కార్పొరేటర్ షేక్ షాజహాన్ పర్వీన్, 4వ వార్డు ఆర్షియా పర్వీన్, 5 వ వార్డు జీఎల్‌బి సుజాత, 6వ వార్డు షేక్ నీలోఫర్, 7వ వార్డు జుబేర్ అహమ్మద్, 18వ వార్డు పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

'మైఖేల్ గ్యాంగ్' ట్రైలర్ విడుదల

కర్నూలు కల్చరల్: 'మైఖేల్ గ్యాంగ్' సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమం బుధవారం సీక్యాంప్ టీజీవీ కళాక్షేత్రంలో జరిగింది. పార్దురెడ్డి నిర్మాణ సారథ్యంలో కిరణ్ మండపాటి రచించి దర్శకత్వం వహించారు. వెంకి వీణ సంగీతం అందించారు. సాయికిరణ్, శేఖర్, వినయ్, చిరంజీవి, మారుతి శంకర్, మణి రాజ్, చిన్న నరసింహులు, తేజల సినిమాలో నటించారు. కార్యక్రమానికి కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరై ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఆయన మాట్లాడుతూ మైఖేల్ గ్యాంగ్ సినిమాను ఆదరించాలన్నారు. కొండారెడ్డి బురుజు దగ్గర పార్క్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్కడ సినిమా షూటింగ్ చేసుకోవచ్చన్నారు. రాయలసీమ అంటనే ఫ్యాక్షన్ అనే ముద్ర ఉందని, కానీ ఇక్కడ అలాంటిది ఏమీ లేదన్నారు. ఇక్కడ ప్రేమ, ఆప్యాయతలే ఎక్కువగా ఉంటాయన్నారు. అలాంటివి సినిమాల్లో చూపించాలన్నారు. కేవీ సుబ్బారెడ్డి విద్యా సంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కళాకారులకు అండగా ఉంటామన్నారు. దర్శకులు కిరణ్ మండపాటి మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీన సినిమాను విడుదల చేస్తున్నామన్నారు. అన్ని అంశాలు సినిమాలో ఉన్నాయన్నారు. సినిమాను చూసి లోకల్ ట్యాలెంట్‌ను ప్రోత్సహించాలన్నారు. సీనియర్ నటులు మీనాక్షి రెడ్డి మాట్లాడారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తాం

కర్నూలు కల్చరల్: ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవా సమితి ద్వారా సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తామని సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయమోహన్‌రెడ్డి, ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఏక్యాంప్‌లో సేవా సమితి నూతన కార్యవర్గం అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం, ఫిబ్రవరి 22న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి కార్యక్రమాలను పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహిస్తామన్నారు. సమితి గౌరవాధ్యక్షులు కేవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సేవా సమితికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో సమితి కార్యవర్గ సభ్యులు జోగి వెంకటరామిరెడ్డి, హనుమంతరెడ్డి, సుబ్బారెడ్డి, ఆనీ ప్రతాప్, అపర్ణ, దీప, ధర్మారెడ్డి, లాయర్ సువర్ధారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కోతలు

కర్నూలు(రాజ్‌విహార్): కర్నూలు నగరంలోని బళ్లారీ రోడ్డు సబ్‌స్టేషన్ ప్రాంతంలోని పలు చోట్ల గురువారం విద్యుత్ కోతలు విధించనున్నట్లు కర్నూలు ఆపరేషన్స్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీరు రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల చేపట్టనున్న అభివృద్ధి పనుల కారణంగా రేడియో స్టేషన్ ఎదురుగా ఉన్న రిలయన్స్ మార్ట్ వెనకాల ఉన్న కాలనీలతో పాటు ఢిల్లీ పబ్లిక్ స్కూల్, మల్లారెడ్డి ఫేజ్-1, 2 గార్డెన్స్ వెంచర్స్‌తో పాటు చుట్ట పక్కల ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు.

మా ఆరోగ్యానికి జగనన్న భరోసా

● ఆరోగ్యసిరి కార్డుతో దుడ్లు లేకుండా మా అమ్మకు ఆప్రేషన్ చేసిరి
● ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌తో మహిళ సుభద్రమ్మ
● పెద్ద పడఖానలో 'గడప గడపకు మన ప్రభుత్వం'


గడప గడపకు మన ప్రభుత్వంలో మహిళల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఎంఎ హాఫీజ్‌ఖాన్

కర్నూలు(రాజ్‌విహార్): 'మా అమ్మకు ఆరోగ్యం బాలేకపోతే అర్బన్ ఆస్పత్రికి తీసుకుపోయినాం. గుండె నొప్పికి ఆప్రెషన్ సేయాలి.. పెద్దాసుపత్రికి తీసుకెళ్ల మన్నారు. ప్రవేట్ ఆస్పత్రిలు కూడా దుడ్లు లేకుండా చేస్తారంటే ఆరోగ్యసిరి కార్డు తీస్కోని పోయి చేర్పిన. అన్ని పరీక్షలు చేసి మర్నాటి రోజు ఆప్రెషన్ చేసిరి. మందులు కూడా ఫ్రీగా ఇచ్చిరి. మా జగనన్న వచ్చినాక ఆరోగ్యసిరి ఏ ఆస్పత్రికి పోయినా దుడ్లు లేకుండా సూస్తున్నారు. మా ఆరోగ్యానికి జగనన్న భరోసా ఇచ్చారంటూ' పెద్ద పడఖాన వీధికి చెందిన సుభద్రమ్మ ఎమ్మెల్యే ఎంఏ హాఫీజ్‌ఖాన్‌తో చెప్పుకుంది. బుధవారం ఎమ్మెల్యే 8వ వార్డులో వివిధ శాఖల అధికారుల కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పెద్ద పడఖానలో వీధుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలుకరిస్తూ వారి సమస్యలు, ఇబ్బందులు తెలుసుకున్నారు. ప్రభుత్వం మూడేళ్లలో మంజూరు చేసిన పథకాల సంక్షేమ క్యాలెండర్‌ను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల వైద్య ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. మహానేత వైఎస్ఆర్ తీసుకొచ్చిన ఆరోగ్య శ్రీ పథకాన్ని మరింత మెరుగుపర్చి అనేక రకాల వ్యాధులకు చికిత్స పొందే అవకాశం కల్పించారని వెల్లడించారు. ఈ కార్డు ఉంటే ఏ ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లినా ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చని చెప్పారు. సంక్షేమ పథకాలకు అర్హత ఉంటే చాలని, ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అనిల్‌కుమార్, షాకీర్, ఫారూక్, యూసుఫ్, బాసిత్, శ్రీను, ముస్తాక్, ఇమ్రాన్ అలీ, హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మద్దెల శ్రీనివాసరెడ్డి



కర్నూలు(లీగల్): ఆంధ్రప్రదేశ్ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాసిటర్స్, ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 1999 చట్టం కింద నమోదైన కేసులలో ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించడానికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా న్యాయవాది మద్దెల శ్రీనివాసరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం ఆ మేరకు కర్నూలు జిల్లా న్యాయస్థానంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈయన 2002వ సంవత్సరం కర్నూలు జిల్లా బార్‌అసోసియేషన్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకుని తన వృత్తిని కొనసాగిస్తున్నారు. ఈయన ఈ పదవిలో మూడు సంవత్సరాలు కొనసాగనున్నారు. మద్దెల శ్రీనివాసరెడ్డి నియామకం పట్ల సీనియర్ న్యాయవాదులు శీలం శివరామకృష్ణ ప్రసాద్, ఎం.ఎల్.శ్రీనివాసరెడ్డి, వై.శ్రీనివాసులు, పి.సువర్ణరెడ్డి, కె.రాజమోహన్‌రెడ్డి, బి.లోకేశ్వరరెడ్డి, శ్రీకొండ మనోహర్, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ పాలూరు రవిగువేరా, కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.ఆర్.కృష్ణ, కాటం రంగడు హర్షం వ్యక్తం చేశారు.

ఏపీ వ్యవసాయ సలహా మండలి సభ్యుడిగా బెల్లం మహేశ్వరరెడ్డి



కర్నూలు(అగ్రికల్చర్): ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సలహా మండలి(ఏపీ అగ్రికల్చర్ అడ్వైజర్ బోర్డు) సభ్యుడుగా కర్నూలుకు చెందిన బెల్లం మహేశ్వరరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో ఆర్‌టీ నంబరు 11 జారీ చేసింది. బుధవారం ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ సలహా మండలిని ప్రకటించింది. దీనికి చైర్మన్‌గా వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా వ్యవసాయ శాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ వై.మధుసూదన్‌రెడ్డి నియమితులయ్యారు. మొత్తం 8 మంది సభ్యులు ఉండగా.. ఇందులో కర్నూలుకు చెందిన బెల్లం మహేశ్వరరెడ్డి ఉన్నారు. ఈయన ప్రస్తుతం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ సలహా మండలిలో సభ్యుడుగా నియమితులైనందుకు ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తన బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

బాధితులకు అండగా ఉండాలి

కర్నూలు(లీగల్): ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు అండగా ఉండాలని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులను ఎస్సీ, ఎస్టీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.స్వాములు కోరారు. నూతనంగా జిల్లా కమిటీ సభ్యులుగా నియమితులైన పి.టి.సాయిప్రదీప్, పి.రవిశాస్త్రి, వై.రాజు, శాంతకుమార్, ప్రభుదాసు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను కలసి సన్మానించారు.

7న ఎస్‌జీఎఫ్ పోటీలు

కర్నూలు (టౌన్): ఈ నెల 7వ తేదీ స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ -19 విభాగంలో పవర్ లిఫ్టింగ్, బేస్‌బాల్ పోటీలు నిర్వహించనున్నారు. ఈమేరకు ఎస్‌జీఎఫ్ అండర్-19 కార్యదర్శి పద్మావతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

కర్నూలు (టౌన్): నగరంలోని బి.క్యాంపు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని వీణాకుమారి గత నెల డిసెంబర్ 10న ప్రకాశం జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పరుగు పందెంలో ప్రతిభ చాటి రెండవ స్థానంలో నిలిచింది. దీంతో అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఆ విద్యార్థినిని బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ శీల సౌజన్య అభినందించారు.

మానసిక ధైర్యాన్ని పెంచే హిప్నాటిజం

కర్నూలు(హాస్పిటల్): హిప్నాటిజం ద్వారా మనిషిలో మానసిక ధైర్యం పెరుగుతుందని హిప్నోథెరపిస్ట్ డాక్టర్ శిరిగిరెడ్డి జయరెడ్డి చెప్పారు. ప్రపంచ హిప్నోసిస్ దినాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక బళ్లారిచౌరస్తాలోని సీబీఆర్ రమేష్ హాస్పిటల్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిప్నోసిస్ వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. అనంతరం డాక్టర్ సీబీఆర్ రమేష్‌బాబు ప్రసంగించారు.

రవీంద్ర, శ్రీకృష్ణ కాలేజీల వార్షికోత్సవం

కర్నూలుసిటీ: స్థానిక అబ్బాసనగర్‌లోని శ్రీకృష్ణ, రవీంద్ర జూనియర్ కాలేజీల వార్షికోత్సవ వేడుకలు బుధవారం రవీంద్ర కాలేజీలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రవీంద్ర విద్యా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు జి.పుల్లయ్య, జి.పుల్లయ్య ఇంజినీరింగ్ కాలేజీ హ్యూమానిటీస్ హెచ్‌ఓడీ డాక్టర్ సునీత, రవీంద్ర మహిళా ఇంజినీరింగ్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డా.ఉష శ్రీలు పాల్గొని ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

నేడు మహాధర్నా

కర్నూలు(సెంట్రల్): నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ గురువారం మహాధర్నాను నిర్వహిస్తున్నట్లు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కర్నూలులోని ధర్నా చౌక్‌లో జరిగే ధర్నాకు కర్నూలు, అనంతపురం జిల్లాల నుంచి పంటలు నష్టపోయిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ ధర్నాకు అఖిలపక్ష రైతు సంఘాలతో పాటు మాజీ మంత్రి చంద్రమోహన్‌రెడ్డి, సీపీఎం మాజీ కార్యదర్శి పి.మధు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణతో పాటు పలు రాజకీయ పార్టీల నేతలు హాజరువుతున్నట్లు చెప్పారు.

వైకల్యం ఎదుగుదలకు అవరోధం కాదు

● మున్సిపల్ కార్పొరేషన్ షాపుల్లో దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్
● మేయర్ బి.వై.రామయ్య


బ్రెయిలీ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మేయర్, తదితరులు

కర్నూలు(అర్బన్)/కర్నూలు(హాస్పిటల్): అంగవైకల్యం మనిషి ఎదుగుదలకు అవరోధం కాదని, దివ్యాంగులు నిరాశతో క్రుంగిపోవాల్సిన అవసరం లేదని నగర మేయర్ బి.వై.రామయ్య అన్నారు. బుధవారం బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ 214వ జయంతి సందర్భంగా స్థానిక బి.క్యాంప్‌లోని జాతీయ అంధుల సమాఖ్య నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు పి.విజయ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బి.వై.రామయ్యతో పాటు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ కె.జి.గోవిందరెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి సోమశేఖర్‌రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ సబియా పర్వీన్, జాతీయ అంధుల సమాఖ్య అధ్యక్షుడు ఎస్.పుష్పరాజ్, కార్యదర్శి బి.అనిల్‌కుమార్, జాతీయ కార్యదర్శి ఆర్.విశ్వనాథ్‌రెడ్డి, కార్యదర్శి రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన అనంతరం జరిగిన కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని షాపుల్లో దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్ ప్రకారం షాపులను కేటాయిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు దివ్యాంగుల పట్ల చిన్నచూపు చూడకుండా ప్రోత్సహించాలన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని సూచించారు. ఏడీ విజయ మాట్లాడుతూ ప్రతి ఏడాది దివ్యాంగులకు వివిధ ప్రభుత్వ శాఖల రోస్టర్ రిజిస్టర్లను సమగ్రంగా పరిశీలించి ఖాళీగా ఉన్న పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా 2018 నుంచి 2021-2022 వరకు 25 మంది అంధులకు ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. అలాగే 2022-23లో ఏడు పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. అంధ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, వాకింగ్ స్టిక్స్ పంపిణీ చేశామన్నారు. ఈ నేపథ్యంలోనే 2023 నూతన సంవత్సరానికి బ్రెయిలీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం 22 మంది అంధులు రక్తదానం చేశారు.

గిరిజన గురుకులాల జాయింట్ సెక్రెటరీపై చర్యలు తీసుకోండి

కర్నూలు(అర్బన్): ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల మూడవ జాతీయ క్రీడల నిర్వహణలో నిధులను దుర్వినియోగం చేసిన గిరిజన గురుకులాల జాయింట్ సెక్రెటరీని విధుల నుంచి తొలగించాలని ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ నేతలు కోరారు. బుధవారం స్థానిక కార్యాలయం వద్ద టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ చంద్రప్ప ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రప్ప మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గత నెలలో విజయవాడలో గిరిజన గురుకుల పాఠశాలల విద్యార్థులకు జాతీయ స్థాయి క్రీడలను నిర్వహించిందన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనే వారికి నాణ్యమైన పౌష్టికాహారం, శిక్షణకు ప్రభుత్వం అధిక మొత్తంలో నిధులను విడుదల చేసిందన్నారు. అయితే క్రీడల నిర్వహణకు సంబంధించిన జాయింట్ సెక్రెటరీ నిధులను దుర్వినియోగం చేసి ఒక్క రోజు కూడా క్రీడాకారులకు పౌష్టికాహారం అందించలేదని ఆరోపించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన గిరిపుత్రులకు సరైన సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా ప్రవర్తించారన్నారు. ఈయనపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామరాజు, పీ వెంకటేష్, ఏఎస్ఏ అధ్యక్షులు మధుశేఖర్, దేవేంద్రనాయక్, కాటం ఏసు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు శ్రమించి పనిచేస్తున్నారు


ఎండీని కలిసి సన్మానిస్తున్న వైఎస్ఆర్ ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు

కర్నూలు(రాజ్‌విహార్): ప్రజా రవాణ శాఖ ఉద్యోగులు శ్రమించి పనిచేస్తున్నారని రోడ్డు రవాణ సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమల రావు అన్నారు. వైఎస్ఆర్ పీటీడీ మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు బుధవారం ఆయనను విజయవాడలోని బస్ భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ 2022-23 వార్షిక టార్గెట్‌ను డిసెంబరు నెలాఖరులోగా చేరుకోవడం వెనుక ఉద్యోగుల శ్రమ ఎంతో ఉందని, సంస్థ లాభాల్లోకి వచ్చేందుకు ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సూచించినట్లు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు (కర్నూలు జిల్లా) శంకర్‌రెడ్డి తెలిపారు.

ఎక్కడ హాజరువేశారో తెలిసిపోతుంది!

● పనిచేసే చోటే హాజరువేయాలి : ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల, కర్నూలు మెడికల్ కాలేజీలలో పనిచేసే వైద్యులు, ఉద్యోగులు, సిబ్బంది ముఖ హాజరువేసేలా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల నుంచి ప్రతి ఒక్కరూ ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో రోజుకు మూడుసార్లు ముఖహాజరు వేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే కొందరు పనిచేసే చోట గాకుండా బయట నుంచి హాజరు వేస్తున్నట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. ఉదాహరణకు ఒక డాక్టర్ మెడికల్ కాలేజీ, ఆసుపత్రి పరిసరాల్లో గాకుండా ఎన్ఆర్ పేట, కొత్తబస్టాండ్, గాయత్రి ఎస్టేట్ తదితర ప్రాంతాల నుంచి హాజరువేస్తే ఆ విషయం కళాశాల ప్రిన్సిపాల్, ఆసుపత్రి సూపరింటెండెంట్‌లకు మెసేజ్ వెళ్తుంది. సదరు డాక్టర్ ఫలానా ప్రాంతం నుంచి హాజరువేశారని, సమ్మతమేనా అని వస్తుంది. అది ఉన్నతాధికారుల అభీష్టం మేరకు సదరు డాక్టర్‌కు ఆ రోజున హాజరుపడుతుంది. పనిచేసేచోట లేరని సదరు అధికారి తిరస్కరిస్తే ఆ డాక్టర్‌కు గైర్హాజరు పడుతుంది. ఇకపై ఎవ్వరూ బయటి నుంచి ముఖ హాజరువేసినా దానిని తిరస్కరిస్తామని, పనిచేసే చోట మాత్రమే హాజరు వేయాలని ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

పాత కక్షలతో వ్యక్తిపై దాడి

కర్నూలు: కర్నూలు మండలం పసుపుల గ్రామంలో పాత కక్షలను మనసులో పెట్టుకుని సాములు అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన శ్రీను, రంగడు, ఎల్లప్పతో పాటు మరో ముగ్గురు కలసి కర్రతో దాడి చేసి గాయపరిచారు. బుధవారం ఉదయం సాములు ఇంటి నుంచి బయటకు వెళ్తుండగా నిందితులు కాపు కాసి కర్రతో కొట్టి గాయపరిచారు. దీంతో బాధితుడు కర్నూలు అర్బన్ తాలూకా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

8న షూటింగ్ బాల్ బాలుర ఎంపిక పోటీలు

కర్నూలు (టౌన్): ఈ నెల 8న స్థానిక బి.క్యాంపు క్రీడా మైదానంలో జిల్లాస్థాయి షూటింగ్ బాల్ అండర్-18 బాలుర విభాగంలో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రమణ బుధవారం తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారు విజయవాడలో ఈ నెల 14న జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. వివరాలకు 9000149695(కార్యదర్శి నాగరాజు) నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

'ఆర్‌అండ్‌బీ' నూతన కార్యవర్గం ఎన్నిక

కర్నూలు(అర్బన్): ఆర్‌అండ్‌బీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటైనట్లు ఎన్నికల అధికారి ఏ మల్లికార్జునప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఆర్‌వీ రమణ, అసోసియేట్ అధ్యక్షులుగా ఎం ఈరస్వామి, ఉపాధ్యక్షులుగా వీవీ రాధాదేవి, బీ హరిరంగ, ఏ మాధవస్వామి, బీ సునీల్‌కుమార్ ఎన్నికయ్యారన్నారు. అలాగే కార్యదర్శిగా యు కిరణ్‌కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా యు చంద్రశేఖర్, జాయింట్ సెక్రెటరీలుగా ఈ కిరణ్‌కుమార్, ఎం వెంకటరాముడు, ఎస్ తిరుమల ప్రసారిణి, కోశాధికారిగా ఎస్ వెంకట చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులుగా కే దేశాయ్ ఎన్నికైనట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యవర్గం 2026 జనవరి 3వ తేది వరకు కొనసాగుతుందన్నారు.

రేపు ఐఎన్‌టీయూసీ సమావేశం

కర్నూలు(సెంట్రల్): కర్నూలు, నంద్యాల జిల్లాల ఉమ్మడి ఐఎన్‌టీయూసీ సర్వ సభ్య సమావేశాన్ని శుక్రవారం సాయంత్రం 4 గంటలకు రైల్వే స్టేషన్ గూడ్స్ మైదానంలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు బతుకన్న శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి, ఏపీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, మాజీ పీసీసీ అధ్యక్షుడు సాకె శైలజనాథ్ హాజరవుతారని ఆయన వివరించారు.

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE
1) MAHINDRA ALFA DX PASSENGER DIESEL 2018 MODEL AP21 TE 3351
2) MAHINDRA ALFA LC PLUS DIESEL BS VI 2021 MODEL AP39 UA 0322
3) MAHINDRA ALFA DX DIESEL BS 6 - 2021 MODEL AP39 UA 9742
4) MAHINDRA ALFA DX DIESEL BS 6 - 2022 MODEL AP39 UE 5838
5) MAHINDRA ALFA DX PASSENGER DIESEL 2018 MODEL AP21 TF 2485
6) MAHINDRA ALFA DX DIESEL BS 6 - 2021 MODEL AP39 TZ 5823
Cell : 99594 60083
Door No. 62-65, 1st Floor, S V Complex,
R S Road, KURNOOL.

ఇండియన్ ఆర్ట్స్ & క్రాఫ్ట్స్ ఎక్స్‌పో-2023
హస్తకళలు మరియు చేనేత వస్త్రముల ప్రదర్శన & అమ్మకం


జనవరి 29 వరకు
Timings : 10.30 a.m. to 9.00 p.m.
10% Discount on Debit & Credit Cards
ఎగ్జిబిషన్ కమ్ సేల్
STBC కాలేజీ గ్రౌండ్
కర్నూలు